# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 415 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.18.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కాసేపట్లో రైల్వే మంత్రితో సీఎం రేవంత్ భేటీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరికాసేపట్లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్తో భేటీ కానున్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు కూడా పాల్గొననున్నారు. రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులు, ఇతర రైల్వే అభివృద్ధి అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

## కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

కేసీఆర్ కుటుంబం కడుపు నిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని విమర కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సూచన తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు. కేసీఆర్ మొదట అసెంబ్లీకి రావాలని సూచించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేటీఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు రాయడం ఆపేసి, ఒక ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు కోల్ ఇండియా సిద్ధం కిషన్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

రాష్ట్రంలో పెట్టుబడుల విషయమై సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రాష్ట్రంలో రూ. 10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు కోల్ ఇండియా, ఎన్ ఎల్ సిఇండియా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సౌర, పవన్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందుకొచ్చాయన్నారు. పంప్డ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్లోనూ పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు శ్రీధర్ బాబు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

సీఎంగా రేవంత్ పేరును ప్రకటించినప్పుడు అందరం కలిసి పని చేయాలని నిర్ణయించామన్న శ్రీధర్ బాబు ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన ఉన్న నేత రేవంత్ అని కితాబు సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని వెల్లడి తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డిని పార్టీ హైకమాండ్ నిర్ణయించినప్పుడు జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. రేవంత్ పేరును హైకమాండ్ నిర్ణయించినప్పుడు అందరం కలిసి పని చేయాలని, ఆ నాయకుడికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందించాలని ఆలోచించామని చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాల మేరకే తామంతా నడుస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి మంచి నాయకుడని, ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉన్నారని చెప్పారు. గత ఏడాదిన్నర కాలంగా రేవంత్ ను దగ్గరగా ఉండి చూస్తున్నామని... ఒక బలమైన, విజనరీ నాయకుడి లక్షణాలు రేవంత్ లో కనిపిస్తున్నాయని కితాబునిచ్చారు. సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని... ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదలతో శ్రమించారని తెలిపారు. దానికి తోడు ఆయన ప్లానింగ్, టైమ్, అవకాశాలు అన్నీ కలిసి వచ్చాయని చెప్పారు. ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత మరొకటి పూర్తి చేసే పనిలో తాము ఉన్నామని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో అనేక పాలసీ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.






## జూలై 19న ఇండి కూటమి కీలక భేటీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

ఇండి కూటమి జూలై 19న కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ భేటీలో పార్లమెంటరీ పార్టీ నాయకులతో ప్రతిపక్ష ఐక్యతను బలోపేతం చేయడం ద్వారా ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించనున్నారు. రాబోయే వర్షాకాల సమావేశాల్లో పార్లమెంటులో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే దీని ఉద్దేశ్యం. జాతీయ భద్రత, ఇటీవల ఘటనలు, ఎన్నికల కమిషన్పై లేవనెత్తిన ప్రశ్నలు సమావేశంలో ప్రధాన అంశాలుగా ఉండనున్నాయి. ఈ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాయి.

## తెలంగాణలో భారీగా తగ్గిన పంట సాగు విస్తీర్ణం



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 17

ఈ సీజన్లో ఇప్పటివరకు కేవలం 46% భూముల్లోనే పంట సాగు చేసిన రైతులు 132 లక్షల ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా,కేవలం 61 లక్షల ఎకరాల్లోనే రైతులు పంట సాగు చేశారని నివేదిక విడుదల చేసిన వ్యవసాయ శాఖప్రధాన పంటైన వరి విస్తీర్ణం 62.78 లక్షల ఎకరాలు కాగా కేవలం 7.78 లక్షల(12.46%) ఎకరాల్లో మాత్రమే సాగు చేసిన రైతులు 48.93 లక్షల ఎకరాలు ఉండే పత్తి 38.57 లక్షల ఎకరాల్లో,6.70 లక్షల ఎకరాలు ఉండే కంది 3.44 లక్షల ఎకరాల్లో,5.21 లక్షల ఎకరాలు ఉండే మొక్కజొన్న 4.50 లక్షల ఎకరాల్లో, 4.20 లక్షల ఎకరాలు ఉండే సోయాబీన్ 3.31 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేసిన రైతులు మీవీటితో పాటు పప్పు ధాన్యాలు,నూనె గింజల పంట సాగు కూడా తగ్గిపోయిందని తెలిపిన వ్యవసాయ శాఖ ఊహించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్లనే పంట సాగు విస్తీర్ణం తగ్గిందని చెప్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

## రేపు ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను రేపు విడుదల చేసే అవకాశముందని సమాచారం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ నిధులను బిహార్‌లోని మోతీహారీలో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ విడుదల చేయనున్నారు. డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## నాడు ఇంటింటికీ నల్లా నీళ్లు నేడు కన్నీళ్లు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

పల్లెల్లో సాగునీళ్లు లేవు.. పట్నంలో తాగునీళ్లు లేవు. నాడు ఇంటింటికీ నల్లా నీళ్లు నేడు సాగు, తాగునీళ్లు లేక జనం కన్నీళ్లు. అడుగంటుతున్న బోర్లు, పడావుపడ్డ పొలాలు. పాలన చేతగాక పతనమవుతున్న వ్యవస్థలు నీళ్లు కొనలేక, పాట్లు పడలేక ప్రజల అవస్థలు. కాంగ్రెస్ పాపం ప్రజలకు శాపంలి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్!

## జనంలోకి మావోయిస్టు నేతలు



హైదరాబాద్ నివాస్ న్యూస్

జులై 17 తెలంగాణలో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. అనేక మంది మావోలు ఆయుధాలు విడిచిపెట్టి జనంలోకి వస్తున్నారు. తాజాగా రాచకొండ పోలీసుల ఎదుట ఇద్దరు కీలక మావోయిస్టు నేతలు లొంగిపోయారు. జననాట్య మండలి ఫౌండర్ సంజీవ్, ఆయన భార్య పోలీసులకు సరెండర్ అయ్యారు. ఆంధ్ర, తెలంగాణ, దండకారణ్య ప్రాంతంలో ఈ ఇద్దరు మావోయిస్టులు పనిచేస్తున్నారు. గద్దర్‌తో పాటు జననాట్య మండలి వ్యవస్థాపకుడిగా సంజీవ్ ఉన్నారు. అలాగే దండకారణ్యం స్పెషల్ జోనల్ సెక్రెటరీగా కూడా సంజీవ్ పనిచేశారు. సంజీవ్‌తో పాటు ఆయన భార్య దీనా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిద్దరిని ఈరోజు (గురువారం) మధ్యాహ్నం 12 గంటలకు సీపీ సుధీర్ బాబు మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. రెండు రోజుల క్రితం ఆత్రం లచ్చన్న, చౌదరీ అంకు భాయి రామగుండం పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. వారం వ్యవధిలోనే నలుగురు కీలక నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు.

కాగా.. మావోయిస్టు పార్టీని అంతమొందించడమే లక్ష్యంగా 2024, జనవరి నుంచి కేంద్ర ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో ఎంతో మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు కీలక నేతలు ఒక్కొక్కరిగా నేలరాలుతున్నారు. దీంతో మావోయిస్టు ఉద్యమం బలహీనపడింది. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల్లో కూడా భయాందోళన నెలకొంది. దీంతో చాలా మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోతున్న పరిస్థితి. గత ఆరు నెలల్లో వందల సంఖ్యలో మావోస్టులు పోలీసులకు సరెండర్ అయ్యారు. ఆపరేషన్ కగార్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 85 మంది మావోయిస్టులు హతమయ్యారు. వేల సంఖ్యలో జవాన్లు ఆపరేషన్ కగార్‌లో పాల్గొని మావోయిస్టులను మట్టుబెట్టే పనిలో ఉన్నారు. మావోయిస్టులు ఎటూ తప్పించుకోకుండా చేయడంతో పాటు వారి నివాస స్థావరాలను ధ్వంసం చేస్తున్నారు. వారికి నిలువ నీడ లేకుండా చేయడంతో ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కూడా మావోయిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతున్న పరిస్థితి..

# ఇజ్రాయిల్-పాలస్తీనా వార్ ఎఫెక్ట్!

## గాజాలో ఆహారం కోసం తొక్కిసలాట. 20 మంది మృతి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

గాజా స్ట్రిప్‌లో బుధవారం అమెరికన్ సంస్థ నిర్వహించిన ఆహార పంపిణీ కేంద్రంలో తొక్కిసలాట ఈ ఘటనలో 20 మంది పాలస్తీనియన్లు మృత్యువాత ఇజ్రాయెల్ దాడులతో గాజాలో ఆహారం కొరత ఎక్కడ ఆహారం దొరికితే అక్కడకు పరుగులు తీస్తున్న జనం పలు సహాయక కేంద్రాల వద్ద తొక్కిసలాటలు ఇజ్రాయిల్ భీకర దాడులతో ఆసుపత్రిలో వైద్యం సైతం అరకొరే!

# ఇకపై పగలు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులకు సంబంధించి కీలక అప్ డేట్ వచ్చింది. రాత్రి వేళల్లో మాత్రమే చేసే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ఇక నుంచి పగటి పూట కూడా చేస్తామని నగర జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. బుధవారం ఖైరతాబాద్ లోని మింట్ కాంపౌండ్ లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ను ఆయన పరిశీలించారు. పగలైనా, రాత్రైనా మద్యం తాగి వాహనాలు నడిపితే శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.


# తెలంగాణలోని 14 గ్రామాలు మహారాష్ట్రలో విలీనం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

తెలంగాణలోని 14 గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేసే ప్రక్రియ ప్రారంభించినట్లు మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ తెలిపారు. 14 గ్రామాల రెవెన్యూ రికార్డులు తమ వద్ద ఉన్నాయని, ప్రజలు మహారాష్ట్రకు చెందిన ఓటర్లని, మహారాష్ట్రలోనే ఓటు వేస్తారన్నారు. కానీ, సరిహద్దు వివాదాల గురించి నేను మాట్లాడటం సముచితం కాదన్నారు.

# కన్న కూతురుతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు



జనగాం జిల్లా నివాస్ న్యూస్ జూలై 17

జనగామ జిల్లాదేవరుప్పుల మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఆమె కన్న తండ్రి లైంగికంగా వేధించాడు. ఈ విషయం ఆ బాలిక తల్లికి చెప్పినప్పటికీ ఆమె స్పందించ లేదు. మరోసారి వేధించడంతో బాలిక తన పెద్దమ్మకు జరిగిన విషయం తెలిపింది. దీంతో ఆమె సహకారంతో బాలిక స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాలిక తండ్రిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపారు.కాగా ఆ బాలికను బాలల సంరక్షణ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.


# భారీ వర్ష సూచనతో అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాల సూచనలతో అమర్నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ ఉదయం నుంచి కొత్త యాత్రికుల బృందాలను గుహ వైపు అనుమతించడం లేదని అధికారులు తెలిపారు. గండేర్బల్ జిల్లా బాల్టాల్ మార్గంలో కొండచరియలు విరిగిపోవడంతో ఓ మహిళా యాత్రికురాలు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. భద్రత చర్యల్లో అధికారులు నిమగ్నమయ్యారు.

# భగవద్గీత శ్లోకాల పారాయణం తప్పనిసరిచేసిన ఉత్తరాఖండ్ సర్కారు




హైదరాబాద్ నివాస్ న్యూస్17

ఉత్తరాఖండ్ ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీత శ్లోకాల పారాయణం తప్పనిసరి చేసిన సర్కారు పుష్కర్ సింగ్ ధామీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం...

1. ప్రతిరోజూ ఒక గీతా శ్లోకాన్ని పఠించాలి.
2. దాని అర్థం, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించాలంటూ ఉపాధ్యాయులను ఆదేశాలు
3. ప్రతివారం ఓ శ్లోకాన్ని ఎంపిక చేసి, అర్థంతో పాటు నోటీసు బోర్డులో వేయాలని ఉపాధ్యాయులకు సూచన
4. విద్యార్థులు శ్లోకాలు నేర్చుకునేలా ప్రోత్సహించాలి

# వ్యభిచారం చేయమని ఒత్తిడి నిరాకరించిందని ప్రియుడు చాకుతో పొడిచి హత్య





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 17

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు రాజోలు మండలం బి.సావరం గ్రామం సిద్ధార్థనగర్ లో ఓ వివాహిత యువతిని ఆమె ప్రియుడు దారుణంగా హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా నివాసముంటున్న ఓలేటి పుష్ప (22) గతంలో వివాహం చేసుకుని విడాకులు తీసుకుంది. అనంతరం షేక్ షమ్మ (22) అనే యువకుడితో కలిసి గత ఆరు మాసాలుగా బి.సావరం గ్రామంలో అద్దె ఇంట్లో సహజీవనం చేస్తోంది. షమ్మ గత కొన్ని రోజులుగా మద్యంతాగి పుష్పను వ్యభిచారం చేయాలని గొడవపడుతూ ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో "నా వెంట రావాలి" అంటూ మరోసారి అదే విషయంపై వాదన చోటుచేసుకుంది. పుష్ప నిరాకరించడంతో కోపంతో షేక్ షమ్మ ఆమెను చాకుతో ఎడమ రొమ్ము మీద, కాలిపై పొడిచి హత్య చేశాడు. దీనితో పాటు పుష్పను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆమె తల్లి గంగ, సోదరుడిని కూడా గాయపరిచి పరారయ్యాడు. తీవ్రంగా రక్తస్రావం అయిన పుష్ప ఘటనాస్థలంలోనే మృతి చెందింది. సమాచారం అందుకున్న రాజోలు సీఐ నరేష్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. నిందితుడు షేక్ షమ్మ కోసం 2 టీమ్ లతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# బనకచర్లపై చంద్రబాబు డ్రామాలు : మాజీ మంత్రి అంబటి

అమరావతి బ్యూరో : బనకచర్ల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్రామాలు ఆడుతున్నారని జలవనరులశాఖ మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం సాయంత్రం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో బాబు పదేపదే మోసం చేస్తున్నారని వివరించారు. ఒకవైపు పోలవరం ఎత్తు తగ్గించారని, మరోవైపు బనకచర్లకు నీటిని మళ్లిస్తామని ఎలా చెబుతారని ప్రశ్నించారు. చిత్తశుద్ధిలేని మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో భాగస్వామిగా ఉండి అనుమతులు తెచ్చుకోలేకపోయారని విమర్శించారు. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుపై కూడా నిజాలు చెప్పడం లేదని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుకు వైసిపి వ్యతిరేకం కాదన్నారు.పోలవరం డయాఫ్రం వాల్ కూడా అనుమతించిన దానికంటే తక్కువ మందం వేస్తున్నారని పేర్కొన్నారు.

# ముగ్గురి వద్దనే వెయ్యి కోట్లా వీళ్లు దొరికినోళ్లుదొరకనోళ్లు ఇంకెంత మందో?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17




కాళేశ్వరం ప్రాజెక్టు కొందరు నీటిపారుదల శాఖ అధికారులకు వరంగా మారింది. కోట్ల రూపాయల నిధులను కూడబెట్టారనడానికి ఏసీబీ గత కొంతకాలంగా జరుపుతున్నదాడులతో స్పష్టమవుతుంది.ఇప్పటి వరకూ కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులందరూ కోట్లు కూడబెట్టుకున్నారు. దీన్ని బట్టిచూస్తుంటే కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులకు కాసుల వర్షం కురిపించిందని ఏసీబీ దాడుల ద్వారా అర్థమవుతుంది. ఇప్పటి వరకూ ముగ్గురు నీటి పారుదల శాఖ అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో ముగ్గురి నుంచి దాదాపు వెయ్యి కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు కనుగొన్నారంటే ఏ రేంజ్ లో అవినీతికి పాల్పడ్డారో అర్థమవుతుంది. ప్లాట్లు, ఫ్లాట్లు, వ్యవసాయ భూములు, విల్లాలు, ఖరీదైన కార్లు, బంగారం, వెండి ఆభరణాలు చూసి ఏసీబీ అధికారులే అవాక్కవుతున్నారు. ఈ రేంజ్ లో సంపాదించారంటే కాళేశ్వరం ఎంత వరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

మురళీధరావు ఆస్తులు చూస్తే...నీటిపారుదలశాఖ మాజీ ఈఎన్సీ మురళీధరావు ఇంట్లో జరిపిన సోదాల్లో కోట్లాది రూపాయల అక్రమార్జన బయటపడిందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ఆయన ఆస్తుల విలువ ఆరువందల వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లో విలువైన భూములు, ఇంటి స్థలాలలతో పాటు పవర్ ప్రాజెక్టు, ఖరీదైన ఫ్లాట్లు, ఇంటి స్థలాలు, విల్లాతో పాటు బంగారం, వెండి ఆభరణాలను ఉన్నట్లు కనుగొన్నారు. ఇక బ్యాంకు లాకర్లను కూడా తెరవాల్సి ఉంది. అది తెరిస్తే ఇంకా ఎన్ని ఆస్తులు బయటపడతాయోనంటున్నారు. హైదరాబాద్ లోని మోకిలాలో 6,500 చదరపు గజం స్థలం ఉంది. అలాగే హైదరాబాద్ శివార్లలో పదకొండు ఎకరాల సాగు భూమి కూడా ఉంది. జహీరాబాద్ లో టూ కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టు, బంజారాహిల్స్, యూసఫ్ గూడ, కోకపేట, బేగంపేట్లో నాలుగు ఫ్లాట్లు, నాలుగు ఇళ్లస్థలాలను ఉన్నట్లు సోదాల్లో ఏసీబీ అధికారులు కనుగొన్నారు.వరంగల్, కోదాడా ప్రాంతంలోనూ అపార్ట్ మెంట్లతో పాటు కొండాపూర్ లోని ఖరీదైన విల్లా ఉంది. అయితే లాకర్ ఓపెన్ చేస్తే మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశముందని భావిస్తున్నారు.నూనె శ్రీధర్ ఆస్తులు రెండు వందల కోట్లు...ఇక కొన్నాళ్ల క్రితం మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నూనె శ్రీధర్ అక్రమార్జనను కూడా ఏసీబీ అధికారులు వెలికి తీశారు కాళేశ్వరం మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా ఉన్ననూనె శ్రీధర్ భారీగా ఆస్తులను కూడబెట్టినట్లు సోదాల్లో కనుగొన్నారు. అమీర్ పేట్ లో కమర్షియల్ కాంప్లెక్స్ తో పాటు ఇక తెల్లాపూర్ లో విల్లాతో పాటు కరీంనగర్ లో మూడు ఇళ్లు, షేక్ పేట్ లో ఒక ఫ్లాట్, ఇంకా వ్యవసాయ భూములున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. ఇవి కాకుండా కరీంనగర్, హైదరాబాద్, వరంగల్ లలో పంధొమ్మిది ఓపెన్ ప్లాట్లు ఉన్నాయని ఏసీబీ దర్యాప్తులో వెల్లడయింది. దీంతో పాటు పదహారు ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఉంది. ఇక కార్లు, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు కూడా ఉన్నాయి. వీటి మొత్తం ఆస్తుల విలువ రెండు వందల కోట్లకుపైగానే ఉంటుందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. లాకర్లు ఓపెన్ చేసిన తర్వాత మరిన్ని ఆస్తులు బయటపడ్డాయి. హరిరామ్ ఆస్తులివీ.కాళేశ్వరం మాజీ ఈఎన్సీ హరిరామ్ ఇంటిపై ఏసీబీ సోదాలు కొంతకాలం క్రితం జరిగాయి. హరిరాం ఇళ్లు, ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. . ఈ ఆస్తుల విలువ రెండు వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేశారు. హరిరామ్ భార్య కూడా ఇంజనీరింగ్ అధికారిగా పనిచేస్తుండటంతో ఆమె ఇళ్లలోనూ తనిఖీలను నిర్వహించారు. హరిరామ్ కు శామీర్ పేట్ లో ఒక విల్లాతో పాటు, కొండాపూర్ లో విల్లా, శ్రీనగర్ కాలనీ లో ఒక ఫ్లాట్ తో పాటు మాదాపూర్ లోనూ మరొక ఫ్లాట్ ఉందని తేల్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోనూ కమర్షియల్ స్పేస్ ను హరిరామ్ కొనుగోలు చేసినట్లు ఏసీబీ అధికారులు కనుగొన్నారు. మర్కూక్ మండలంలో ఇరవై ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమితో పాటు, పటాన్ చెర్వులో ఇరవై కుంటల భూమి, హైదరాబాద్ లోని శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్లు ఇళ్లు, బొమ్మల రామారంలో ఒక ఫామ్ హౌస్, కుత్బుల్లా పూర్ లో ఓపెన్ ఫ్లాట్, మిర్యాలగూడలో ఒక ఫ్లాట్, మామిడితోట, రెండు బీఎండబ్ల్యూ కార్లు, బంగారు ఆభరణాలు, నగదు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఇలా ముగ్గురి ఆస్తుల విలువే మార్కెట్ విలువ వెయ్యి కోట్ల రూపాయలకు పైగానే ఉ ఒడటంతో కాళేశ్వరం కాసులు కురిపించిందని చెప్పకనే చెప్పొచ్చు.

# ములుగు జిల్లా కలెక్టర్ కి బి జె పి పార్టీ జిల్లా అధ్యక్షుడు బలరాం వినతిపత్రం



ములుగు నివాస్ న్యూస్ జూలై 17

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలుపై ములుగు కలెక్టర్‌కు ములుగు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం వినతిపత్రం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ములుగు జిల్లాలో సమర్థవంతంగా అమలవ్వకపోవడంపై ములుగు జిల్లా బీజేపీ నేతలు కలెక్టర్ కార్యాలయం పాలనాధికారి రాజ్ కుమార్ కి బృందంగా వెళ్లి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – కేంద్ర ప్రభుత్వం ఎంతో సంకల్పంతో చేతివృత్తుల వారి కొరకు ప్రవేశపెట్టిన "ప్రధాని విశ్వకర్మ యోజన" కింద చేతివృత్తులు చేస్తున్న వృత్తిదారులకు చేస్తున్న వృత్తి శిక్షణ ఇచ్చి వారికి లక్ష రూపాయలు పూచికత్తు లేని రుణాల మంజూరులో ములుగు జిల్లాలోని బ్యాంకులు సహకరించకపోవడం తీవ్రంగా ఖండనీయమన్నారు. ఎన్నో రోజులుగా లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ, రుణాలు మంజూరు కావడం లేదని వారు కలెక్టర్ కి తెలియజేశారు అందుకే ములుగు జిల్లాలో తక్షణమే జిల్లా స్థాయిలో అన్ని సంబంధిత శాఖలతో పాటు బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించి, పథకం అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు,జారీ చేసి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్దిదారుల కు రుణాలు వెంటనే ఇవ్వాలని కలెక్టర్ ని బీజేపీ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

శ్రీలమంతుల రవీంద్రాచారి – ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి

శ్రీ జినుకల కృష్ణాకర్ రావు – జిల్లా వైస్ ప్రెసిడెంట్

శ్రీ పైడకుల మల్లేశ్ – వెంకటాపురం బిజెపి మండల అధ్యక్షుడు

ఈ పథకం ద్వారా వృత్తిదారులకు వాస్తవమైన లాభం చేకూరాలంటే బ్యాంకుల సహకారం తప్పనిసరిగా అవసరమని వారు స్పష్టం చేశారు.

# టైలరింగ్ శిక్షణ వలన మహిళలకు ఉపాధి అవకాశాలు








హనుమకొండ జిల్లా 17 జూలై నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే అన్నారు. గురువారం రోజున ఎస్ఎంఎస్ సాంఘిక సేవా సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో హసన్పర్తి మండలం వంగపాడు గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టి శిక్షణా కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ తో కలిసి క్షమాదేష్ పాండే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరైన మహిళలను ఉద్దేశించి తాను మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో టెక్స్టైల్స్ వస్త్ర పరిశ్రమ అనేది ప్రాముఖ్యంగా అభివృద్ధి చెందుతుందని మరియు అందరికీ వ్యాపారానికి అనుగుణంగా అందుబాటులో ఉందని కావున మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇప్పించడం వలన టెక్స్టైల్స్ పార్కుల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా లభిస్తాయని కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాజరైన మహిళలకు సూచించారు. కార్పొరేటర్ రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నైపుణ్య శిక్షణలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు ఈ యొక్క కార్యక్రమం నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ట్రిబ్యునల్ హనుమకొండ సభ్యులు లిడాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు పేదరికాన్ని ఎదుర్కోవడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణ వారిలో ఎంతో ఆత్మస్థైర్యాన్ని అందించడమే కాకుండా ఆర్థిక పురోగతికి ఉపయోగపడతాయని తెలిపారు . ఈ యొక్క కార్యక్రమంలో నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవాసంస్థ ప్రాజెక్టు లికోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు ఈసంపల్లి సుదర్శన్ ట్రైనర్ లత మెడికల్ ఆఫీసర్ రవళి తో పాటు దాదాపు 30 మంది నిరుపేద మహిళలు కౌమార బాలికలు పాల్గొన్నారు

# 7.22 కోట్ల రూపాయలు తిరిగి చెల్లించాలంటూ కురుచేటి రామచంద్ర మూర్తికి హైకోర్టు ఆదేశం

## భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం మండలంలో డిస్టిక్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ, నిధుల దుర్వినియోగం కేసులో పిట్టా శ్రీనివాసరెడ్డికి న్యాయ విజయం








...conducted by the enquiry officer and the said officer submitted the report stating that there is huge misappropriation by the then Chairman DCMS during his tenure to a tune of Rs.7,22,30,957-42/- (Rupees Seven Crores Twenty Two Lakhs Thirty Thousand Nine Hundred Fifty Seven and Forty Two paise only). After receiving the said enquiry report the 4th respondent herein the then Deputy Registrar of Cooperative Society/District Cooperative Officer, Bhadradri Kothagudem is appointed as surcharge officer and he issued surcharge notices to the 3rd respondent

ATTESTOR ASST. REGISTRAR O/o District Co-op. Officer Bhadradri Kothagudem Dt — DEPONENT District Co-op. Officer Bhadradri Kothagudem Dt



...Cooperative Marketing Society Limited, Khammam. The Inquiry Officer has conducted Inquiry and submitted report on 30.05.2017 in which he traced out an amount of Rs.7,22,30,957.42 has been mis-appropriated under (12) items of fraud.

Further it is also submitted that basing on the findings of Inquiry Report, the surcharge action will be initiated against the concerned delinquents under sec. 60 of TSCS Act, 1964 and also powers delegated vide G.O.Ms.No.10, dated: 30.01.2017.

The Inquiry report is herewith submitted in duplicate for kind perusal.

Encl: Report in duplicate — District Cooperative Officer.



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 17**

రైతుల సంక్షేమం కోసం ఏర్పాటైన డిస్టిక్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) నిధులను దుర్వినియోగం చేసి, కోట్ల రూపాయల మోసానికి పాల్పడిన మాజీ చైర్మన్ కురు చే టి రామచంద్ర మూర్తికి తెలంగాణ హైకోర్టు గట్టి తీర్పు ఇచ్చింది. మొత్తంగా రూ. 7,22,30,957 తిరిగి చెల్లించాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ వివాదం 2013లో ప్రారంభమైంది. నూగురు (PACS )సభ్యుడు మరియు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి, అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్టిక్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ 46 మండలాల పరిధిలో చైర్మన్ కురు చే టి రామచంద్ర మూర్తిపై, లోకాయుక్తకు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన ఆరోపణల ప్రకారం, రైతులకు అందాల్సిన ఎరువులు, పురుగుమందులు పంపిణీ చేయకుండా అక్రమంగా విక్రయించడమే కాకుండా, రెడియేషన్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో రైతుల నిధులను వృథా చేశారంటూ ఆరోపించారు.

పిటిషన్‌పై అప్పటి లోకాయుక్త, మాజీ చీఫ్ జస్టిస్ స్వర్గీయ సుభాషణ్ రెడ్డి విచారణ జరిపి, సహకార సంఘాల చట్టం (కోపరేటివ్ సొసైటీయాక్ట్ ) సెక్షన్ 51 ప్రకారం విచారణ అధికారిగా అసిస్టెంట్ రిజిస్టార్. ఎన్ వెంకటేశ్వర్లను నియమించారు.కురు చే టి రూ. 7.22 కోట్ల మేర నిధులు దుర్వినియోగం చేసినట్లు తేల్చారు.


అనంతరం ఈ కేసు హైకోర్టుకు బదిలీ చేయబడింది. రిట్ పిటిషన్ నెం. 22117/ 2020గా నమోదు కాగా, పలు విడతలుగా వాదనలు జరిగాయి. జూలై 17, 2025న జరిగిన విచారణలో, గవర్నమెంట్ ప్లీడర్ చైర్మన్ చేసిన మోసం వాస్తవమని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పిట్టా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ( ఐ పి సి ) సెక్షన్ 403, 405, 409, 477Aల కింద ఫిర్యాదులు నమోదు చేసి, నిందితులను జైలుకు తరలించాలనే వాదనలు వినిపించారు.

వాదనలు ఆలకించిన న్యాయమూర్తి జస్టిస్ మాదవ దేవి, నిందితుడు కురు చే టి రామచంద్ర మూర్తి నిధులను తిరిగి చెల్లించాలని, స్పష్టమైన తీర్పును ప్రకటించారు.

ఈ తీర్పుపై రైతులు, న్యాయవాదులు, సహకార సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. "రైతుల నిధులను దోచుకుంటే చట్టం చేతులెత్తదు... తగిన శిక్షను ఖచ్చితంగా విధిస్తుంది" అనే సందేశాన్ని ఈ తీర్పు అందించిందని వారు అభిప్రాయపడ్డారు.

# బంగారం స్మగ్లింగ్ కేసు.. కన్నడ నటికి ఏడాది జైలు శిక్ష



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17**

బంగారం స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యా రావుకు ఏడాది జైలు శిక్ష పడింది. ఈ ఉత్తర్వును విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ నిరోధక చట్టం (COFEPOSA) సలహా బోర్డు ఆమోదించింది. రన్యా రావుతో పాటు మరో ఇద్దరు నిందితులు ఈ కేసులో ఉన్నారు. ఈ శిక్షా కాలంలో వారిలో ఎవరూ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేరు.

# ఎస్ టి కమిషన్ హుసేన్ నాయకు నీ కలిసి న గోదావరి అంజి రెడ్డి



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూలై 17**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రివ్యూ మీటింగ్ కి వచ్చిన జాతీయ ఎస్ టి.కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసి పలు సమస్యల పైన వినతి పత్రం అందజేసిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, రాజు రాథోడ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# మానవతాను చాటుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి



**బొల్లారం: జూలై 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

సాటి మనిషి ప్రాణాపాయ స్థితిలో, ఆపదలో ఉన్నప్పుడు సహాయం అందించడమే మానవత్వం. అందుకు నిదర్శనంగా గురువారం జరిగిన ఒక సంఘటన గురించి చెప్పుకోవడం అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ మందిరం నుండి హార్టెక్స్ రబ్బరు పరిశ్రమలో విధులు నిర్వహించేందుకు వెళ్తున్న ఓ కార్మికుడు లలన్ రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. సైకిల్ పై ప్రయాణిస్తున్న అతడిని రాపిడో వాహనం ఢీకొంది. దాంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించిన స్థానికులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి తీవ్ర రక్త గాయాలతో ఉన్న అతడిని తన వాహనంలో తీసుకుని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆపదలో ఉన్న వారికి సాయం అందించడం పట్ల పలువురు ఆనంద్ కృష్ణారెడ్డి సేవలను అభినందించారు.

# ఎస్ జె ఎఫ్ ఐ ఐ సీ అర్ సి తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా ఎల్. శ్రావణి ఎంపిక చేయడం జరిగినది......



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 17 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయ మండలి సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఆంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్రం...... ఎస్ జె ఎఫ్ ఐ ఐ సీ అర్ సి తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా ఎల్. శ్రావణి ఎంపిక చేయడం జరిగినది...... కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటల రాజేంద్ర సమక్షంలో శ్రావణి అపాయింట్మెంట్ లెటర్, సర్టిఫికెట్ ఆఫ్ మెంబర్షిప్ ఐడి కార్డు అందజేయడం జరిగినది... తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం నాయకులను ఉద్దేశించి ఎంపీ ఈటల రాజేందర్ భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన సమాన హక్కులకు రాజ్యాంగబద్ధమైన న్యాయ సేవలకు ఈ ప్రజాస్వామ్యంలో శాసనంతో నిర్మితమైన భారత రాజ్యాంగ వివిధ కార్యక్రమాలు కుల, మత, పేద, ధనిక,లింగ ప్రాంతీయత అనే వివక్ష లేకుండా వాటి పరిరక్షణ కోసం మానవ హక్కుల సంఘం కృషి చేయాలని,, మానవత సేవలు అందించాలని కోరడం జరిగింది... కార్యక్రమంలో ఎస్ జె ఎఫ్ ఐ సీ అర్ సి రాష్ట్ర అధ్యక్షులు రంగా శ్రీనివాస్ గౌడ్ , ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మైలారం పద్మావతి, సెక్రెటరీ కల్లేటి శ్రీనివాస్, సెక్రెటరీ డిపార్ట్మెంట్ సభ్యులు దమయంతి, ప్రవళిక శోభారాణి భాగ్యరేఖ లలిత, రాజన్న పాల్గొన్నారు

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పూర్తి చేయాల్సిన 2బి హెచ్ కే ఇళ్లపై జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు...



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 17 నివాస్ న్యూస్ ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పూర్తి చేయాల్సిన 2బీ హెచ్ కే ఇళ్లపై జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 30068 2బి హేచ్ కే ఇల్లు ఉండగా అందులో29094 ఇల్లు కేటాయించడం జరిగిందని మిగిలిన 974 ఇళ్ల కేటాయింపు ఈ వారంలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న 6880 ఇళ్ల నిర్మాణాలను వచ్చే మూడు నెలల లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ సమీక్ష సమావేశంలో 2బిహేచ్ కే జిహెచ్ఎంసి ఈ ఈ లు జిల్లా పంచాయతీ ఆర్ అండ్ బి అధికారులు హౌసింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు.





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 17 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం శామీర్ పేట మండలంలోని అలియాబాద్‌లోని శుభం పంక్షన్ హాల్‌లో సెర్ప్, మెప్మా ఆద్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులతో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల లో చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బ్యాంక్ లింకేజీ కింద 619 స్వయం సహాయక సంఘాలకు రూ. 38 కోట్ల 86 లక్షలు, 5 మండలాలకు 3698 స్వయం సహాయక సంఘాలకు సభ్యులకు వడ్డీ రాయితీ కింద కోటి 79 లక్షలు, 5 మంది మహిళలకు లోన్ భీమా కింద 3 లక్షల 19 వేల విలువగల చెక్కుల మేడ్చల్ శాసభ్యులు సిహెచ్. మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి లతో కలిసి చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీలో ఆడబిడ్డకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు మహిళా సంఘాలకు బస్సులిచ్చి కిరాయికి ఇచ్చే విధంగా అవకాశం కల్పించామని, 200 యూనిట్ కరెంట్ ఉచితంగా ఇస్తున్నాం. అలాగే జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ లు నడిపించే బాధ్యత అప్పగించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో వాటిని నిర్వహించే బాధ్యత ఇచ్చాం. గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి రూ. 5 లక్షల వరకు అందిస్తున్నామని తెలిపారు, మహిళలను కోటీశ్వరులుగా చేయటకు దృడ సంక్పంతో రాష్ట్ర ప్రభుత్వము అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా కృషి చేశామని ఆయన తెలిపారు. గతంలో మహిళలను లక్షాదికారులను చేయాలని లక్షం కాగా ప్రస్తుత ప్రభుత్వము కోటీశ్వరులను చేయాలని కృత నిశ్చయంతోపనిచేస్తుందని తెలిపారు. ఇందుకు అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేందుకు ప్రస్తుతం ఉన్న సభ్యులు, సంఘాంలో చేరితే వచ్చే లాభాలగురించి క్షుణ్ణంగా వివరించి నూతన సభ్యులకు సభ్యత్యం కల్పించాలని సూచించారు. మహిళలు నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకొని అందుకు తగిని విధంగా ప్రణాళికను సిద్దం చేసుకుని, లక్ష్యాలను సాధించేందుకు మరింత కష్టపడాలని ఆయన తెలిపారు. చిన్న వ్యాపారమే కదా అని అనుకోకుండా, నిరంతరం కృషి చేస్తే మున్ముందు ప్రగతి సాధించడం పెద్ద కష్టం కాబోదని, తద్వారా ఆర్థికంగా ఎదుగుటకు దోహదపడుతుంది ఆయన సూచించారు.

ఈ సందర్భంగా చామకూర మాల్లారెడ్డి మాట్లాడుతూ ,, ధైర్యే సహాసే లక్ష్మి,, ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 36 వేల స్వయం సహాయక సంఘాలలో సభ్యులు ఉన్నారని, అర్హులైన మహిళలందరిని స్వయం సహాయక సంఘాల గ్రూపులలో చేర్పింటకు కృషి చేయాలన్నారు. మహిళల స్వాలబన కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు రుణాలు అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తుందని సూచించారు. ప్రపంచ దేశాలలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి మట్లాడుతూ మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువును అమ్ముకొనుటకు ప్రభుత్వ అవకాశాలు కల్పిస్తుందని, తద్వారా వచ్చే లాభాలను వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాని చెప్పారు. ఇంట్లో బాధ్యతలు నిర్వహణలో మహిళలే రోల్ మోడల్‌గా ఎదుగుతున్నారని, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందిన సభ్యులకు వ్యాపారం చేసేందుకు కావల్సిన శిక్షణలు ఇస్తామని తెలిపారు. ఎ రంగంలో కావాలంటే ఆ రంగంలోనే శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ మహిళ ఆర్థిక అవృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ కమీటీలు బాధ్యతకూడా మహిళలకు అప్పగించామని అన్నారు. పాఠశాలలో యూనిఫామ్స్ కుట్టుటకు వారికే అప్పగిస్తే నిర్ధేశించిన సమయంలోపు బట్టలను కుట్టి అప్పగించడం అభినందనియమని ఆయన అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఐకేపి సంఘాల కు వడ్ల కొనుగోలులో ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందితే వారి కుటుంబంతో పాటు రాష్ట్రం , దేశం మొత్తం బాగుంటదని ఆయన వివరించారు. అత్యదికంగా మహిళలు పనిచేస్తున్న దేశాలు అభివృద్ధిలో కొనసాగుతున్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహిళా సంఘాల ద్వారా లబ్ధిపొందిన మహిళా సభ్యులు తమ తమ అనుభవాలను తెలియజేసారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధులు ఇందిరా మహిళా శక్తి పై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా , వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింగ్ యాదవ్, గ్రందాలయ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఇంచార్జ్ డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శాంతమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజయలక్ష్మి, తహాశీల్దార్, యంపిడిఓ, అలియాబాద్ మున్సిపల్ కమీషనర్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సెర్ప్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**అమీన్పూర్: జులై 17 (నివాస న్యూస్ ప్రతినిధి)**

నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలకు సైతం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట రెయిన్బో మెడోస్ కాలనీలో మంచినీటి నల్ల కనెక్షన్లను గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు. అనంతరం ఐలాపూర్ గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైన గ్రామాలలో గల కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అమీన్పూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు.. పంపిణీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విలీన గ్రామాల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్జాదారుల చేరనుండి ముదిరాజ్ కులస్తుల స్మశానవాటిక కాపాడాలని, తహసీల్దార్ కి వినతిపత్రం అందించిన కీసర ముదిరాజ్ సంఘం..



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై, 17నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

సర్వేనంబర్, 09 లో ముదిరాజుల స్మశాన భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరిన ముదిరాజ్ సంఘం మేము కీసర ముదిరాజ్ సంఘం (మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కీసర సర్వే సంబరు 9 లో మాపూర్వీకుల కాలం 00-10 గుంటుల స్మశాన భూమి ఉంటది. కొన్ని వందల సంవత్సారాల నుండి మా కులం సంబంధించిన సమాదులు ఇప్పటి వరకు మా తాత, మూత్తతలు వందల సంఖ్యలో ఉన్నవి.కానీ ఈ మద్య పక్కన ఉన్న భూ యజమాని అయిన 1). కందాడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాంరెడ్డి, 2), కందాడి గోపాల్ రెడ్డి తండ్రి రాంరెడ్డి అనే వ్యక్తులు నర్సరీ కి తన భూమి లీజుకు ఇచ్చే క్రమంలో మాయొక్క అతి పురాతనమైన సమాదులు తవ్వి ధ్వంసం చేసినారు. మా స్మశాన భూమి కొంత కబ్జా చేసినారు. మా సంఘసభ్యులు అయినా నాయకపు శ్రీనివాస్ గారి తండ్రి 52 సంవత్సరాలు అయ్యింది ప్రతి సంవత్సరం సమాది వద్దకు కుటుంబ సభ్యులు వెల్లేవారు. ఇప్పుడు వెళ్లేసరికి అక్కడ ఉన్న సమాదిని అనవాళ్లు లేకుండ తొలగించడం జరిగింది. ఈ విషయం తెలిసిన సమాధుల వద్దకు వెళ్లి పరిశీలించగా పక్కన ఉన్న ఆ భూమి యజమానులను అడిగే ప్రయత్నం చేయగా మా సంఘ సభ్యులు అందరి పై వాళ్ళ మనుషులు తిట్టుతూ కొట్టడానికి రావడం, మీకు ఇక్కడ ఏముంది అని గేటు పెట్టి తాళు వేసుకున్నాడు. లోపల ఉన్న సమాదులను చూడటానికి ఎవ్వరిని రానివ్వటంలేదు. మా అందరి తరుపున మేము కోరేది ఏమనగా మాకు ఉన్న 00-10 గుంటల స్మశాన వాటిక భూమి సరిహద్దులు వేసి ఇవ్వాలని కోరుతు న్నాము. సమాదులను ధ్వసం చేసిన తగు చర్యలు తీసుకోవాలని మరొక్కసారి కోరుతున్నాము.

## జాతీయ వడ్డెర సంఘ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ ని సన్మానించిన దండుగుల స్వామి

హైదరాబాద్ జూలై 17 నివాస్ న్యూస్ ప్రతినిధి:-జాతీయ వడ్డెర సంఘం నూతన జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ ని సన్మానించిన దండుగుల స్వామి. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో శ్రీధర్ ని ఘనంగా సన్మానిస్తూ స్వామి మాట్లాడుతూ వడ్డెర్లనే ఎస్టి జాబితాలో చేర్చాలని జాతీయ స్థాయిలో పోరాటాలను సాగించి .. సాధించు కోవాలన్నారు... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరను గుర్తించి సీట్ల కేటాయించాలన్నారు.. మనలో ఐకమత్యం పెరిగినాడే రాజకీయ ఫలితాలు వస్తాయన్నారు



## ప్రథమ వర్ధంతికి హాజరైన తెలంగాణ రాష్ట మంత్రి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ జూలై 17**

గురువారంరోజు వెంకటా పూర్ మండలం రామాంజాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బుర్ర సమ్మయ్య తల్లి ప్రథమ వర్ధంతి కి ఇదే గ్రామానికి చెందిన డాక్టర్ రాజమౌళి తండ్రి రాగుల రాజయ్య దశ దినకర్మ కు హాజరై వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి, సీతక్క మరియు భద్రాచలం ఏమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్ రావు ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ పాపాల వల్లే పోలీసుల నుంచి నాకు నోటీసులు బండి సంజయ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17**

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో గురువారం ఆయన స్పందించారు. "నాతో పాటు నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తాను" అని బండి సంజయ్ అన్నారు

## స్కూల్ పిల్లలకు బ్యాడ్జీలను అందజేసిన సిరోలు తాహసిల్దార్ పున్నం చందర్







**సిరోల్ జూలై 17 (నివాస్ న్యూస్):**

మండలం మన్నెగూడెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తరగతుల వారీగా క్లాస్ లీడర్లను ఎంపిక చేయడంజరిగింది. ఎంపికైన వారికి ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు బ్యాడ్జిలను సీరోలు తాహసిల్దార్ పొన్నం చందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. స్కూల్ కెప్టెన్ బాడ్జిని పదో తరగతి విద్యార్థినికి పంపిణీ చేశారు. ఎంపికైన వారందరినీ తాసిల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండపల్లి సీతారాంరెడ్డి మరియు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## వేగంగా ఎత్తిపోతల పథకం పనులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వేగంగా జరుగుతున్నాయి. మక్తల్ మండలం కాచ్వార్ వద్ద కాంట్రాక్ట్ సంస్థ ఇనుప పైపుల తయారీ, తిప్రాస్ పల్లి వద్ద సిమెంట్ పైపుల తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయి. రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించాలని జిల్లా జల సాధన సమితి కో కన్వీనర్ నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పైపుల తయారీ కేంద్రాన్ని సందర్శించారు.

## ఎంఇఓ డాక్టర్ ప్రభు దయాల్ నేతృత్వంలో రామవరం రిజర్వు అటవీ ప్రాంతంలో విత్తనాలు జల్లిన ఎన్ సి సి విద్యార్థులు






**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారి స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు విత్తనాలను సేకరించారు.కొత్తగూడెం మండల పరిధిలో సేకరించిన సుమారు 40 కేజీల గానుగ, వేప,టేకు తదితర గింజలను మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ నేతృత్వంలో ఆనందఖని పాఠశాలకు చెందిన ఎన్ సి సి విద్యార్థులు రామవరం రిజర్వు అటవీ ప్రాంతంలో నేడు విరివిగా జల్లారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం, ఎన్ సి ఎస్ ఆఫీసర్ మరియు విద్యార్థులను ఎంఇఓ అభినందించారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎన్ సి సి ఇన్చార్జి ఆఫీసర్ వీరు, హెచ్.ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు రమేష్, మరియు ఎన్ సి సి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ కోసం కొత్త రేషన్ కార్డుదారులు ఇలా చేయండి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకం కింద ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. అయితే కొత్తగా రేషన్ కార్డులు పొందినవారు ఈ పథకాన్ని పొందేందుకు విద్యుత్ బిల్లులోని కస్టమర్ ఐడీకి ఆధార్ కార్డును అనుసంధానం చేసి అధికారిక వెబ్సైట్ నుంచి దరఖాస్తు పత్రాన్ని డౌన్లోడ్ చేసి నింపాలి. తర్వాత స్థానిక మున్సిపల్ కార్యాలయాల్లో పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీ కేంద్రాల్లోని అధికారులకు దాన్ని సమర్పించాలి.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళిక రూపకల్పన: ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్

**టేబుల్ టెన్నిస్ ను క్రీడలను ప్రారంభించిన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఐటిడిఎ పి ఓ రాహుల్**

**ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రత్యేక కృషి**





**నివాస్ న్యూస్ పాల్వంచ**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించి,వివిధ క్రీడలలో కూడా ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి వారిని అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన టేబుల్ టెన్నిస్ ను క్రీడలను శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయడానికి అన్ని ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా వ్యాసరచన,ఉపన్యాసం పోటీలతోపాటు కుట్లు, అల్లికలు,కరాటే తదితర అంశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో విద్యార్థులు మంచి మార్కులు సాధించడమే కష్టంగా ఉండేదని ప్రస్తుతం విద్యతో పాటు శారీరకంగా, మానసికంగా,దృఢత్వంతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు గాను ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు ఆశ్రమ పాఠశాలలో హాకీ,హ్యాండ్ బాల్,బాల్ బ్యాట్మెంటన్,రెజ్లింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఏడాది ఐదు ఆశ్రమ పాఠశాలలో టేబుల్ టెన్నిస్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

విద్యార్థులు బాగా చదువుకొని అనుకున్నది లక్ష్యం సాధించేవరకు శ్రమించాలని అన్నారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి తాజా కూర గాయలతో విద్యార్థులకు సమయానుకూలంగా భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ టి డి ఓ చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ, హెచ్ఎం భద్రం, వార్డెన్ ప్రమోద్, మరియు గోపాల్ రావు, పిఈటి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నా పుట్టుకా మక్తల్ లోనే నా చావు మక్తల్ లోనే మక్తల్ ప్రజల మధ్యే పెరిగా మంత్రి వాకిటి శ్రీహరి.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం . మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది మైనార్టీ వ్యక్తికి అతి త్వరలో మార్కెట్ చైర్మన్ పదవి మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 200 ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మైనార్టీలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పాడి , పశుసంవర్ధక , డెయిరీ, క్రీడా , యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం... రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా 200 మంది ముస్లిం మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... నియోజవర్గంలో ప్రతి ఏటా కనీసం 500 మంది మైనారిటీలకు ఉచిత కుట్టు మిషన్లను ఇకపై అందజేస్తామని, ఒక కుట్టు మిషన్ తో ఒక కుటుంబం జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. ఇంతపాటు మైనారిటీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు, అతి త్వరలో మైనారిటీ వ్యక్తికి మార్కెట్ చైర్మన్ పదవిని కేటాయించనున్నట్లు తెలిపారు తాను మక్తల్ లోనే పుట్టానని , తన చావు మక్తల్ లోనే అని, ఇదే మక్తల్ ప్రజల మధ్య పెరిగానని, మక్తల్ నియోజకవర్గం కోసం ఇతర నియోజకవర్గాల కంటే రెండింతల నిధులు తీసుకొచ్చి ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తానని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



భావోద్వేగంతో తెలిపారు దీంతోపాటు జిల్లా షెడ్యూల్ కులాల సమాఖ్య లిమిటెడ్ పెద్ద జట్రం.న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మరో 35 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, జిల్లా మైనారిటీ ఆఫీసర్ రషీద్, నాయకులు బాలకృష్ణారెడ్డి, కోళ్ల వెంకటేష్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చెరువులను చెత్తకుప్పల్లా చేస్తారా?



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పొదిలి : రాష్ట్రంలో మంచినీటి చెరువులను చెత్త కుప్పల మారుస్తున్న టిడిపి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పొదిలి పెద్ద చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదిలి పెద్ద చెరువుకు సాగర్ జలాలు మళ్లించేందుకు ఉద్దేశించిన పథకం ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన టిడిపి ప్రభుత్వం దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. మంచినీటి చెరువులను నగర పంచాయతీ చెత్తతో నింపడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో చేపట్టిన పలు ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు. మార్కాపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయగా దానిని టిడిపి ప్రభుత్వం పూర్తి చేయకుండా ప్రైవేట్ వారికి అప్పగించే కుట్ర జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో

వైసీపీ నాయకులు కెవి రమణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, వై వెంకటేశ్వరరావు, కల్లం సుబ్బారెడ్డి, షేక్ మస్తాన్‌వలి, జి శీను, గుజ్జుల రమణారెడ్డి, రబ్బాని, గుంటూరు పిచ్చిరెడ్డి నారాయణరెడ్డి, నాగిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నగర పంచాయతీ నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా పేబ్యాక్ సొసైటీ

## నిరంతరంగా పే బ్యాక్ సొసైటీ సేవలు... విద్యార్థులకు సన్మానం
## పేద విద్యార్థులకు భీమ్ మిషన్ ఆఫ్ ఐడియాలజీ చేయూత
## మాలమహానాడు జాక్ రాష్ట్ర కన్వీనర్ దామల సర్వయ్య



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం/ టౌన్/ టి ఎన్ జి ఓస్ కేంద్ర సంఘంలో కార్యదర్శి గా ఎన్నికైన జమ్మి జయపాల్ విజయకుమార్తోపాటు ఐ ఐ టి మద్రాస్ లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆర్థిక చేయుతనందించి సన్మానించిన పే బ్యాక్ సొసైటీ...భీమ్ మిషన్ . ఖమ్మంలోని టి ఎన్ జీ ఓస్ ఫంక్షన్ హాల్లో పే బ్యాక్ సొసైటీ అత్యవసర సమావేశం జరిగింది. దీనికి ముఖ్యతిదిగా ఎస్ సి కార్పొరేషన్ రిటైర్డ్ ఈడీ దామళ్ళ సరవయ్య పాల్గొన్నారు. . ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ జిల్లాలో నిర్వహిస్తున్న సేవలను కొనియాడారు. పేద, ఆర్థిక స్తోమత లేని ఎంపిక చేసిన కుటుంబాలకు చేయుతనందించాలని లక్ష్యంతో పనిచేయడం అభినందనీయం అన్నారు. వ్యవస్థలో పేదలకు సహాయం చేయాలానే సుగుణాన్ని అలవార్చుకోవాలని కోరారు. సొసైటీ నాయకులు జంగం లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యకమంలో టి ఎన్ జి ఓస్ కేంద్ర కార్యావర్గంలో కార్యదర్శి గా ఎన్నికైన జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్ తో పాటు ఐ.ఐ.టి లో ర్యాంక్ సాధించిన లింగాల ఆదర్శ్, పెరుమాళ్లపల్లి సుమాంజలి విద్యార్థులను సత్కరించి, నిరుపేద విద్యార్థిని సుమాంజలి కి 25,000/-, లింగాల ఆదర్శ్ కు 10,000/- మొత్తం 35,000 రూపాయల నగదును పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహాయం చేయటం జరిగింది. భీమ్ మిషన్ ఆఫ్ ఐడియాలజీ దామాల సర్వయ్య పదివైల రూపాయలు విద్యార్థులకు అందించారు,అలాగే పే బ్యాక్ సొసైటీ నాయకులు చిలకబత్తిని కనకయ్యలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మద్రాస్ ఐఐటి లో సీటు సంపాదించిన పెరుమాళ్ళ సుమాంజలి, లింగాల ఆదర్శ్ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి తల్లి తండ్రులకు మరియు మనమొచ్చిన సమాజానికి తప్పకుండా సేవలు అందించాలని కోరారు నేడు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సంవత్సరాలుగా సొసైటీ చేస్తున్న సేవలను గుర్తుంచుకొని తిరిగి మరల మీ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ కి పోటీ చేస్తున్న అడ్వకేట్ మర్రి ప్రకాష్, రెంటాల ఆనంద్, అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లింగాల రవికుమార్, వరదా నర్సింహారావు, పెరుమాళ్ళ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు, దామల్ల సత్యం పప్పుల వేణుగోపాల్, మోతపోతుల బాబురావు, పాగా యోనా, సొసైటీ సభ్యులు మోహన్ రావు, సాయిబాబు, రాములు, విజయ్,గోవింద్, కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ ను సస్పెండ్ చేయాలి..ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శివాసు నాయక్.



బయ్యారం జులై 17 :నివాస్ న్యూస్ ప్రతినిధి

నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో పనిచేస్తున్న ఓ టీచర్ ఆ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని అతని పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేసారు. గురువారం విలేకర్ల తో మాట్లాడుతూ నామలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉత్తర భారత దేశానికి చెందిన టీచర్లు పనిచేస్తున్నారని వారు గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఆరోపించారు.ఈ విషయం బయట చెబితే మిమ్ములను పై తరగతులకు ప్రవేశం కల్పించమని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఈఎంఆర్ఎస్ లలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా చులకనగా చూస్తూ వారిమధ్య బేదాభిప్రాయాలు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ విధమైన ప్రవర్తన కలిగిన అధ్యాపకులకు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ లు సహకరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వారిని వెంటనే విధులనుండి తొలగించాలని సంబధిత అధికారులనుడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్,మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 140 మందికి సీఎం ఆర్ పి. చెక్కులు అందించిన మంత్రి. వాకిటి.శ్రీహరి



నివాస్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా.

మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ, మగనూరు, ఉట్కూర్, నర్వ, మక్తల్ మండలాలకు చెందిన బాధితులకు గురువారం మంత్రి వాకిటి శ్రీహరి నియోజకవర్గ కేంద్రంలో సీఎంఆర్ పి చెక్కులను అందించారు. మొత్తం 140 మందికి చెక్కులు అందజేశారు. పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు.

# సమావేశంలో మాట్లాడుతున్న డిఎఒ నాగేశ్వరరావు

గుంటూరు : జిల్లాలో 2025 ఖరీఫ్ సీజన్లో ఎరువులు, పురుగు మందుల లభ్యత, తయారీదారులు, టోకువర్తకులు పాటించాల్సిన నిబంధనలపై స్థానిక కృషి భవన్లో జిల్లా వ్యవసాయాధికారి అయితా నాగేశ్వరరావు గురువారం సమీక్షించారు. ఈనెల చివరి వారానికి వరి, పత్తిసాగుపై స్పష్టత వస్తుందన్నారు. ఈ సీజన్కు కావాల్సిన ఎరువులు ఇప్పటికే అందుబాటులోకి తెచ్చామన్నారు. వ్యవసాయాధికారులు అందరూ అందుబాటులో ఉన్న ఎరువులు, పురుగుమందుల నాణ్యత నిర్ధారణ, నమూనాలు సేకరిస్తారని, కల్తీ ఎరువులు, పురుగుమందులు చలామణి నివారించటమే వ్యవసాయ శాఖ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కల్తీ ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని చూస్తే క్రిమినల్ కేసుల నమోదుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు అమ్మటం, అవసరంలేని పురుగు మందులను రైతులకు అమ్మజూపటం వంటి చర్యలను ఉపేక్షించబోమని అన్నారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా ఇటువంటి చర్యలను సమర్థవంతంగా నిరోధిస్తామన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో పలు మండలల నూతన కమిటీలు ఎన్నిక



నివాస్ న్యూస్ చంద్రుగొండ

పి ఆర్ టి యు టి ఎస్ భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా అధ్యక్షుడు పూనెం.నర్సయ అద్వర్యంలో నూతన జిల్లా కమిటీ సమావేశమై చంద్రు గొండ మండల ప్రధాన కార్యదర్శిగా ధరావత్ కార్తికేయ(లాలు), మండల మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం.అనిత బేబీ ని మరియు లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షునిగా భూక్యా లక్ పతి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జిల్లా మహిళ అసోసియట్ అధ్యక్షురాలు కళావతి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రశే ఖర్, సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి రాములు,జీవన్ కుమార్, లక్పతి, సూరయ్య, మోహన్ పాల్గోన్నారు.

# ఆగస్టు 20లోగా స్కూళ్లకు కొత్త టీచర్లు చంద్రబాబు





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 17

ఆగస్టు 20లోగా స్కూళ్లకు కొత్త టీచర్లు వస్తారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'ఐదేళ్లలో ఒక్క టీచరుని నియమించకుండా, స్కూళ్లలో టీచర్లు లేకుండానే బాగా చదువు చెప్పామని వైసీపీ గొప్పలు చెప్పుకొంది. నేను పిల్లల్ని బాగా చదివిస్తానని మాటిచ్చా. మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టా. చెప్పినట్లుగానే మొదటి సంతకం మెగా డి ఎస్ సిపై పెట్టా. ఆగస్టు 20లోగా 16,500 మంది టీచర్లను స్కూళ్లకు పంపే బాధ్యత నాది' అని వ్యాఖ్యానించారు.

# సోషల్ మీడియా పోస్టులకు ఇకపై శిక్షలు ఉండవు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17 సోషల్ మీడియా పోస్టులపై ఇప్పటి వరకు నమోదైన ఎఫ్ఐఆర్లు రద్దు చేయాలని అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ సూచన. సోషల్ మీడియా పోస్టుల మీద ఇకపై కేసులు నమోదు చేయొద్దని ఆదేశం. ఆ పోస్టుల ఆధారంగా శిక్షలు కూడా వేయొద్దన్న కేంద్రం. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం.



Most Immediate
Supreme Court matter

No. 21021/46/2016-IS-II/M
Government of India
Ministry of Home Affairs

To,

1. Chief Secretaries of States/ Administrators of UTs,
2. DGPs of all States / UTs

**Subject: Regarding implementation of Hon'ble Supreme Court Order dated 24.03.2015 on striking down of section 66A of the Information Technology Act, 2000.**

The undersigned is directed to refer to the judgment of the Hon'ble Supreme Court given in the matter of Shreya Singhal Vs. Union of India on 24.03.2015, whereby Section 66A of the Information Technology Act, 2000 was struck down, becoming null and void with effect from the date of order i.e. 24.03.2015 and hence no action could be taken under this section. In this connection, all States & UTs were advised vide MeitY DO letter no.4(13)/2012-CLFE/Vol.II dated 11.01.2019 and MHA letter No. 21021/46/2016/IS-II-M dated 14.01.2019 and 01.04.2019, to sensitise the police department / local police authorities in your State / UT for strict compliance of the Hon'ble Supreme Court order dated 24.03.3015 and withdrawal of the all such cases, if any, which were booked under the section 66A of the IT Act,2000 in your State / UT.

2. It has been brought to our notice through an application in Hon'ble Supreme Court that FIRs are still being lodged by some police authorities under the struck down provision of Section 66A of IT, Act, 2000. Hon'ble Supreme Court has taken a very serious view in the matter.

3. It is therefore, requested to direct all the police stations not to register cases under the repealed Section 66A of the information Technology Act,2000 and sensitise the law enforcement agencies for the compliance of the order issued by the Hon'ble Supreme Court on 24.03.2015. If any case has been booked in your State under section 66A of the IT Act, 2000, it should immediately be withdrawn.

(Shailendra Vikram Singh)
Deputy Secretary (CIS)
North Block, New Delhi

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.

## పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి.
## మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.
## మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి మంత్రి సీతక్క.





ములుగు నివాస్ న్యూస్ జులై 17

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో తెలంగాణ

రాష్ట్ర మంత్రి సీతక్క , భద్రాచలం ఎం ఎల్ ఏ తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ప్ పి. కత్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి

పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని,

మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.

రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన

ఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ములుగు నియోజకవర్గంలో లో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు.

మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు.

ఆర్.టి.సి. కి పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు.

మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు.

మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు.

60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆవె సూచించారు.మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు.

మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.

ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.

పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పథకాలతో జిల్లాలో మహిళలు అభివృద్ధి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను

జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప, ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా, 10 కోట్ల రూపాయల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.

మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కట్నం కోసం సొంత భార్యపై, ఆమె కుటుంబ సభ్యులపై దాడి చేయించిన ఎస్ఐ



విజయవాడ నివాస్ న్యూస్ జూలై 17

బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చల్లా ప్రవీణ్ కుమార్ విజయవాడ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన చల్లా ప్రవీణ్ కు, ఖమ్మం జిల్లా మధిరకు చెందిన రాజ్యలతతో వివాహం జరగగా కట్నం కోసం ఇద్దరి మధ్య నిత్యం గొడవలు పెళ్లి సమయంలో కట్నం కింద రూ.10 లక్షలు, 3 ఎకరాల భూమి, ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు, ఒక ప్లాట్ ఇవ్వగా.. తన పేరు మీదకి 3 ఎకరాల భూమి, ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు రిజిస్టర్ చేయలేదని

కుటుంబంలో నిత్యం గొడవలు 6 నెలలుగా సొంతింటికి పంపకుండా ప్రవీణ్ కుమార్ చిత్ర హింసలు పెట్టాడని ఆవేదన వ్యక్తం చేసిన భార్యపెద్దల సమక్షంలో మాట్లాడుతుండగా భార్యపై, ఆమె కుటుంబ సభ్యులపై దాడి చేయించిన ఎస్ఐ చల్లా ప్రవీణ్ కుమార్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో ఘటన.

# హెచ్ సి ఏఅవినీతి మరియు ఐపీఎల్ కాంట్రాక్ట్ అభిమానం వెనుక కేటీఆర్ కవిత ఉన్నారని టి సి ఏ ఆరోపించింది

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ( హెచ్ సి ఏ)లో గత దశాబ్దంలో లోతైన అవినీతి జరిగిందని ఆరోపిస్తూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టి సి ఏ) క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ( ఈ డి)కి ఫిర్యాదు చేసింది. హెచ్ సి ఏ.కార్యకలాపాలపై తెరవెనుక నియంత్రణను అమలు చేస్తున్నారని రాజకీయ ప్రముఖులు కీర్తి రామారావు (కేటీఆర్) మరియు –. కవితలను ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు అతని కంపెనీలు EventsNow.com మరియు MeraEvent.com ద్వారా ఐపీఎల్ టికెటింగ్ కాంట్రాక్టులు లభించాయని టి సి ఏ.ఆరోపించింది. అదనంగా, ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో క్యాటరింగ్ మరియు ప్రయాణ కాంట్రాక్టులు కవిత, కేటీఆర్ మరియు వారి బంధువులతో సంబంధం ఉన్న సంస్థలకు ఇవ్వబడ్డాయని ఆరోపించబడింది. ఈ ఫిర్యాదులో 500%–600 కోట్ల విలువైన బి సి సి ఐ నిధుల దుర్వినియోగం, జట్టు ఎంపికలలో పక్షపాతం, ఐపీఎల్ టిక్కెట్ల బ్లాక్ మార్కెటింగ్ మరియు అనధికార ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని పేర్కొన్నారు. టి సి ఏ ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికలు మరియు సహాయక వీడియో ఆధారాలను సమర్పించింది, ఆర్థిక మరియు పరిపాలనా దుష్ప్రవర్తనపై దర్యాప్తు చేయాలని మరియు బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరింది.



# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

**బాల్యతండాలో ప్రభుత్వ భూమి అక్రమణ**
**స్పాట్ మీదికి వెళ్లి విచారణ చేసి వదిలేయడం వెనుకాల ఆంతర్యం ఏమిటి..?**
**అక్రమార్కులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు**
**జేసిబి యంత్రాలను వదిలేసిన వైనం**
**తెర వెనుకాల ఏం.., జరిగింది..?**
**యదావిధిగా కొనసావగుతున్న భూఆక్రమణ**
**కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి..,**





కురవి, జూలై 17 : (నివాస్ న్యూస్) మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తున్నా రెవిన్యూ అధికారుల తీరు "దున్నపోతు మీద వర్షం కురిసిన" చందంగా ఉంది. ఇంతకీ కురవి మండలంలో ప్రభుత్వ రెవిన్యూ శాఖ ఉన్నట్లా.., లేనట్లా..?అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. బాల్యతండాలో ప్రభుత్వ భూమి కబ్జానే అందుకు నిదర్శనం. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని నేరడ గ్రామ శివారులో, బాల్యతండ వెనుక భాగంలోని సర్వే నం. 545/1లో సుమారు 30 గుంటల ప్రభుత్వ బోడు భూమిని, కొంతమంది వ్యక్తులు అక్రమంగా జేసీబి (హిటాచి మెషిన్) యంత్రాల సహాయంతో చదును చేస్తూ కబ్జా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ భూమి ఆక్రమణపై కురవి రెవిన్యూ అధికారి స్పందించి స్పాట్ మీదికి వెళ్లి విచారణ జరిపారు. ప్రభుత్వ భూమిని యంత్రాల సహాయంతో బోడు భూమిని చదును చేసి కబ్జా చేస్తున్నారని విచారణలో తేలినా భూ కబ్జా నిర్వాహకులపై చర్యలు తీసుకోగా పోగా యంత్రాలను సీజ్ చేయకుండా వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులపై రెవిన్యూ శాఖ పరమైన చర్యలు తీసుకోకుండా వదిలేయడంపై ఆంతర్యం ఏమిటి..? తెరవెనుక ఏం.., జరిగింది..? భూ అక్రమార్కులకు.., రెవిన్యూ అధికారులకు భేరం కుదిరిందా..? ఇలా ప్రజల్లో అనేక ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గత నెల 28 తేదీ నుండి ఇప్పటికే సుమారు 30 గంటల బోడు భూమిని చదును చేశారని స్థానికులు ఆరోపించారు. పలు మార్లు స్థానిక రెవిన్యూ అధికారులకు సమాచారం తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా బాంబులతో బ్లాస్టింగ్ చేసి యంత్రాలతో చదును చేస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. భూ ఆక్రమణలో అధికారుల చేతివాటం ఉందా..? అందుకే కాబోలు పగలు–రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్న యంత్రాలను, నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంలో మౌనం పాటిస్తున్నారు.

రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం..,

కురవి మండలంలోని నేరడ గ్రామ శివారులో బాల్యతండ నూతనంగా గ్రామపంచాయతీ గా ఏర్పాడింధి. బాల్యతండ గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణం, ప్రభుత్వ సదుపాయాల కోసం ప్రభుత్వ భూమి (బోడు) సర్వే నెంబర్ 545/1లో 30 గుంటల ప్రభుత్వ బోడు భూమిని అప్పటి రెవిన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి భూమిని కేటాయించారు. ప్రస్తుతం అదే స్థలాన్ని ఆక్రమణకు గురిచేస్తున్నా..,చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ శాఖ పూర్తిగా విఫలమైంది. కబ్జా కొనసాగుతున్నా చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి భూ కబ్జా నిర్వాహకులపై చర్యలు తీసుకొని, యంత్రాలను సీజ్ చేయాలని, సమాచారం అందించిన స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, హద్దులు చేసి బోర్డు ఏర్పాటు చేసి నూతన భవనం నిర్మాణం కోసం కేటాయించినట్లు స్థలాన్ని రిజర్వ్ చేసి అధికారిక ప్రకటన విడుదల చేయాలి లేకుంటే సమిష్టిగా ఉద్యమానికి దిగాల్సి వస్తుందని గ్రామస్తులు హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి నాపై చేసిన అసత్య ఆరోపణలపై క్షమాపణ చెప్పాలిలేదంటే కోర్టులకు లాగుతా

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 17 రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌ల పేరుతో అబద్దాలు ఆడుతున్నాడు చిట్‌చాట్‌లో నా మీద ఆధారాలు లేని ఆరోపణలు చేయడానికి ఢిల్లీకి వెళ్తున్నాడు నా మీద డ్రగ్స్ కేసుల్లో దర్యాప్తు జరుగుతోందని చెప్పాడు.. రేవంత్ రెడ్డిని నేను సూటిగా అడుగుతున్నాను, నా మీద ఏదైనా డ్రగ్స్ కేసు అయ్యిందా? నీ దగ్గర కనీసం ఒక చిన్న రుజువు అయినా ఉందా? రేవంత్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలను నిరూపించడానికి ఏమైనా ఆధారాలు ఉంటే బహిరంగంగా చూపించమని నేను సవాలు చేస్తున్నా చట్టపరమైన జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి రేవంత్ రెడ్డి ఈ అనధికారిక చిట్‌చాట్‌ల ముసుగులో వ్యక్తిత్వ విధ్వంసానికి పాల్పడుతున్నాడు నాపై రేవంత్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలపై క్షమాపణ చెప్పాలి..



లేదంటే కోర్టులకు లాగుతా, తర్వాత రేవంత్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాలి వస్తుంది – కేటీఆర్

# స్కూల్ బస్సు బోల్తా



నివాస్ న్యూస్ ప్రతినిధి

తణుకు (పశ్చిమగోదావరి) : పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన ఓ ప్రయివేటు స్కూలు బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తణుకు పట్టణంలోని శ్రీ సాయి విద్యాసంస్థలకు చెందిన బస్సు పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెరువు, వెలగలవారిపాలెం, పెనుమంట్ర, జుత్తిగ, రామేశ్వరం గ్రామాలకు చెందిన సుమారు 20 మంది విద్యార్థులతో తణుకుకు బయలుదేరింది. పాలి గ్రామం దాటి రేలంగి శివారు గమళ్లపాడు వద్దకు వచ్చేసరికి అదుపు రోడ్డు పక్కన ఉన్న వరి పొలంలోకి బోల్తా కొట్టింది.

# పాలమూరు పండుగల సాయన్న

నివాస్ న్యూస్ ప్రతినిధి.

1831 లో హైదరాబాద్ రాజ్యంలో వచ్చిన కరువు తీవ్రమైనది. పిడికెడు గింజల కోసం పిల్లలను తల్లిదండ్రులు అమ్ముకున్నట్టు, ప్రజలు కూడా చెట్ల ఆకుల్ని తెంపుకొని తిన్నట్టు, వీధుల్లో శవాలు నిండిపోయి ఉన్నట్టు , చరిత్రకారులు రాశారు. ఈ కరువు కాటకాలే కాకుండా, తెలంగాణ సమాజం క్రూరమైన దోపిడీ ముఠాలను ఎదుర్కొన్నది. పిండారీలు,థగ్గులు వంటి గ్యాంగులు అందుకు ఒక ఉదాహరణ. బ్రిటిష్ ప్రభుత్వం వీరిని అణిచి వేసింది.. కానీ 20 శతాబ్దం వరకు కొందరు వ్యక్తులు బందిపోట్లుగా,దోపిడిదారులుగా మిగిలే ఉన్నారు.కానీ వారికి ప్రజల ఆదరణ కూడా ఉంది. పండుగల సాయన్న అందులో ఒకడు.ఆయన మా పాలమూరు జిల్లాకు చెందిన వాడు. పండుగల సాయన్న అంటే నాకు నా బాల్యం గుర్తుకు వస్తుంది. బాల్యంలో విన్న డక్కలి కళాకారుల కిన్నెర పాట .ఆ పాటలోంచి పరిచయమైన పండుగల సాయన్న అంటే ఇప్పటికీ ఆసక్తి నాకు. డక్కలి కళాకారులు పాడే సుదీర్ఘమైన పాటలో అతన్ని గూర్చి మొదటిసారి విన్నాను

కలిగినోళ్లను కొట్టిండు బీదలకు పెట్టిండు.
పేద పేద లోకులయి పెండ్లిలు చేసిండు.
పాపమేమీ చేయలేదు పండుగల సాయన్న"
అంటూ డక్కలి కళాకారులు పాట పాడుకునేవారు

ఈ పాటను నేను గుడిలోనూ, బడిలోనూ, ఎప్పుడు వినలేదు.కళ్యాణ్ రావు చెప్పినట్టు గుడిబయటి పాట అంటే "అలగా జనానిది" అందులో పాండిత్యం ఉండదు.జీవితముంటుంది.మరో మాట చెప్పాల్సి వస్తే, ప్రముఖ కవి పోతులూరి వీరబ్రహ్మం పేరుతో ప్రచారంలో ఉన్న కాలజ్ఞాన తత్వాల వలే, ఈ పండుగ సాయన్న గూర్చి ఉన్న పాటలో ఎలాంటి కృత్రిమత్వం,అడ్డమైన మూఢ నమ్మకం ఈ పాటలో నాకెప్పుడూ అనిపించలేదు.జీవితాన్ని దండగా గుచ్చి పాడినట్టే ఉండేది.

ఇంచుమించు ఈ పాట రోజూ వినపడేది.

పండుగల సాయన్న దొంగతనాలు దోపిడీలు చేసిఉండచ్చు. కానీ అది ప్రజల కోసం చేసినవై ఉంటాయి. అందుకే ఆయనను దేవులపల్లి రామానుజరావు తిరుగుబాటుదారుడు అన్నాడు. మరికొందరు బందిపోటు దొంగ కూడా అన్నారు. నేను బాల్యంలో ఉన్నప్పుడు పూలన్ దేవిని కూడా ఇలాగే బందిపోటు దొంగ అన్నట్టు చెప్పారు పంతుళ్ళు

బహుశా ఇతనూ అలాంటి వాడే అయ్యిటాడు.




ఆయన్ని 1910 లో ఉరి తీసి చంపినట్టు తెలుస్తుంది.

అయన ముదిరాజ్ కులానికి చెందిన వాడు అంటారు. ఆయన మోహర్రం పండుగరోజు పుట్టినవాడని,

ఆ పండుగ చుట్టూ ప్రచారంలో ఉన్న మరో కథని బట్టి చూస్తే ,మోహర్రం పండుగ కోసం దొంగతనం చేస్తున్నప్పుడే ఆయన ఆలోచన మారి, పెద్దోళ్లని కొట్టి, పేదలకు పెట్టాలనే ఎరుక కల్గిందని

ఓ కథ కూడా ప్రచారంలో ఉంది. కానీ ఇప్పుడు మొహరం పండుగ వస్తే కొన్ని ప్రాంతాల్లో బందోబస్తు పెట్టాల్సి వస్తుంది. అది వేరే చర్చ. ఈ కథలో ఎంత నిజం ఉందో కూడా తెలియదు. ఒకవేళ నిజమే అయి ఉంటే అది ఆయన సామరస్య గుణానికి ఓ ఉదాహరణ...

పండుగ సాయన్నను చంపాలని అనుకున్నప్పుడు అప్పటి సంస్థానాదీశురాలు రాణి శంకరమ్మ కాపాడాలని ప్రయత్నం చేసిందని అంటారు. కానీ ఆ రాణి శంకరమ్మనే పండుగ సాయన్న వంటి "మియాసాబు" ప్రజల మనిషిగా పేరుపొందిన వాడిని చంపేసిందనీ అంటారు. చరిత్ర ఇంకా స్పష్టంగా రికార్డు అయి ఉంటే బాగుండేది అనిపిస్తుంది.

# మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచుతారా? లేదా!

తాడేపల్లి రూరల్ :నివాస్ న్యూస్ ప్రతినిధి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ జాతీయ రహదారి వద్ద గురువారం మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, ఏపీ మున్సిపల్ కమిషనర్ రాష్ట్ర కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు మండే ఎండ ను సైతం లెక్క చేయకుండా, వేలాదిగా తరలివచ్చారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాను అడ్డుకునేందుకు పోలీసులు భారీ సంఖ్యలో జాతీయ రహదారి వద్ద మోహరించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది కాలంగా ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అనేక ఆందోళనలు, ప్రదర్శనలు, ధర్నాలు చేసినప్పటికీ ముఖ్యమంత్రి, సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి మున్సిపల్ కార్మికుల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. 11 వేల సంతకాల సేకరణతో, 7000 పోస్ట్ కార్డుల వినతులతో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిన్నవించుకున్న సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పరిసరాలను, వీధులను శుభ్రం చేస్తూ సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పెడచెవిన పెట్టిన నేపథ్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందన్నారు. సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో మున్సిపల్ కార్మికుల ప్రస్తావనలేదని ఆయన మండిపడ్డారు. పట్టణ ప్రాంతాలలో 12000, గ్రామీణ ప్రాంతాలలో పదివేలకు పైబడి వేతనాలు పొందుతున్నారని నెపంతో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు కోత విధించడం అన్యాయమని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నారని సమస్యలను పరిష్కరించకుండా దాటవేశారన్నారు. మున్సిపల్ కార్మికుల గత సమ్మె సందర్భంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, దహన సంస్కారాలకు 15 వేల రూపాయల నుండి 20వేల రూపాయల వరకు పెంపు, ఎక్స్గ్రేషియా 5 లక్షల నుండి ఏడు లక్షల రూపాయలు పెంపు తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత



ఇవ్వలేదని ఆయన అన్నారు. తల్లికి వందనం పథకం ఏ ఒక్క మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల బిడ్డలకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు 21 వేల రూపాయల నుండి 24 వేల రూపాయలు పెంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుంటే మున్సిపల్ కార్మికుల న్యాయమైన పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర కన్వీనర్ బి. ముత్యాలరావు, కో కన్వీనర్ ఎస్ జ్యోతి బస్,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి జాన్ బాబు, కె శ్రీనివాసరావు, షేక్ సిలర్, పూనే పల్లి శ్రీనివాసరావు, నాగేంద్ర, ఏ టి ఎం నాగరాజు, ఆర్ వేణు, వెంకట్రావ్, మల్లిఖార్జున రావు, సుబ్బారాయిడు, యన్ బాబు రావు, తాడేపల్లి పట్టణ సి ఐ టీ యు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, రాజధాని సి ఐ టీ యు నాయకులు యం రవి, మంగళగిరి సి ఐ టీ యు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, తాడేపల్లి మండల సి ఐ టీ యు నాయకులు దొంతి రెడ్డి వెంకట రెడ్డి, పల్లె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఒకటి రెండ్రోజులలో కార్మికుల అనుకూల ప్రకటన

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుందని, పట్టణభివృద్ధి పుర పరిపాలన శాఖ జాయింట్ డైరెక్టర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రామయ్య లు ధర్నా కు వెళ్తున్న కార్మికుల వద్దకు వచ్చి చెప్పారు. ప్రస్తుతం మున్సిపల్ శాఖ మంత్రి, సంబంధిత అధికారులు ఢిల్లీ వెళ్లారని, కార్మికుల శ్రమ వలన స్వచ్ఛ అవార్డు వచ్చిందని తెలిపారు. ఒకటి రెండ్రోజులలో జీతాల పెంపు ప్రకటన వస్తుందన్నారు

# ఎమ్మెల్యేని కలిసిన వెయిట్ లిఫ్టర్ రెడ్డి భవాని

విజయనగరం కోట :నివాస్ న్యూస్ ప్రతినిధి ఏషియన్ యూత్ జూనియర్ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన విజయనగరం మండలం కొండకరకం గ్రామానికి రెడ్డి భవాని ఈరోజు స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అది విజయలక్ష్మి నుంచి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోల్డ్ మెడలను అందుకొని ఆమెలో వేసి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి రాష్ట్రానికి దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అదేవిధంగా తమకు కావలసిన వెయిట్



లిఫ్టింగ్ సామాగ్రి ఏమి కావాలో చెప్తే సమకూర్చడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏదైనా కంపెనీ కి చెప్పి సపోర్ట్ అందించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.

# రహదారి పునర్నిర్మాణానికి శంకుస్థాపన

యర్రగొండపాలెం:నివాస్ న్యూస్ ప్రతినిధియర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు వరకు కలుపుతూ వెళ్లే ప్రధాన రహదారి పలు సంవత్సరాలుగా అత్యంత అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తేమతో, గుంతలతో, మట్టి కందులతో నిండిపోయిన ఈ రహదారిపై కాలినడకన పోవడమే పెద్ద సమస్యగా మారింది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుండటంతో ప్రజలు ఎన్నోసార్లు అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినప్పటికీ గతి లేకుం డా పోయింది. ఈ నేపథ్యంలో టీడీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకొని రహదారి పునర్నిర్మాణానికి రూ. 2.85 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన రోడ్డు పునర్నిర్మాణానికి భూమిపూజ చేశారు. శంకుస్థాపన అనంతరం స్వయంగా ప్రొక్లెయినర్ ఎక్కి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను, మండల కేంద్రాలను కలుపుతూ వెళ్లే ఈ రహదారి చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది.

